"అయ్యో, అయ్యో! రైలు కూతకూసింది కదిలిపోతుందో ఏమిటో సామాన్లన్నీ దిగాయా దిగండర్రా తొందరగా అలా చూస్తారేమండీ, ఆ కిటికీలో నుంచి పెట్టెలు అందిస్తున్నారు! అందుకోండి!'

భార్య హడావుడి గమనించిన వీరయ్యగారు కూడ రైల్లో జనం వెనకాలే ఉండిపోయి దిగ లేక తటపటాయిస్తున్న వాళ్లని తొందర చేశారు

'మగ పెళ్ళివార మంయితిమి! ఇంకా దిగాల్సిన వాళ్ళున్నారు, ఓ క్షణం ఆపమని గార్డుతో చెప్పండి!

భార్య అమాయకత్వానికి విసుక్కున్నారు వీరయ్యగారు

వీళ్ళ అవస్థ చూచి నలుగురూ సాయం పట్టి సామానంతా కిందకు దించారు రైలు వెళ్ళిపోయింది

'సామాన్లన్నీ లెక్కబెట్టండ్రా, అన్నీ వచ్చాయో లేదో!'

'అన్నీ వచ్చాయి, నువ్వేం కంగారు పడకు' అని పెళ్ళి పెద్ద ధైర్యం చెప్పాడు పెళ్ళికుమారుడు, తల్లి అయిన జానకమ్మగారికి

మొత్తం పాతిక ముప్ఫయి మంది దాకా దిగారు పెట్టెలూ, బెడ్డింగులూ, చేతి సంచులూ, బుట్టలూ, మర చెంబులూ ప్లాట్ ఫారం మీద పడేశారు కొందరప్పుడే నీరసంతో కనబడ్డ పెట్టెలమీద బెడ్డింగుల మీద కూచు న్నారు ఉసూరోమని

"ఇప్పటికి రైలు ప్రయాణమయింది ఇక బండి ప్రయాణం మిగిలి ఉంది" అని చేయబోతున్న ప్రయాణాన్ని గురించి బెంగ పెట్టుకున్నాడు పెళ్ళికొడుకు స్నేహితుడు, అతి సుకుమారుడు అయిన కుశాలరావు

"ఇదేం స్టేషను బాబూ! కాఫీ నీళ్ళైనా లేవు" ఒక నాజూకయిన అమ్మాయి మదురు

చేతో వట్టుకుని బాధ పడింది

పెళ్ళికొడుకు శంకరం మరొక స్నేహితునితో కబుర్లల్లో మునిగిపోయాడు

జానకమ్మగారు మాత్రం వళ్ళంతా కళ్ళు జేసుకుని నాలుగు వేపులా పారజూసుకుంది పాపా వంతా దిగినట్టే !

ఉన్నట్టుండి ఆమెకు అనుమానం కలిగింది

'ఏమండీ! మన పెట్టె ఏదీ ! అందులో పెళ్ళి కూతురికని చేయించిన నగలూ— బట్టలూ అవీ ఉన్నాయండీ! ' అన్నది కంగారుగా

'అన్నీ ఉన్నాయి నువ్వు నోరు మూసుకో అదుగో ఆ పరుపు చుట్ట కింద ఉంది ఆ పెట్టె సరేనా !'

'హమ్మయ్య ! గుండె బేజారయిపోయింది గదండీ ! బోలెడన్ని నగలూ బట్టలూనూ మరి ' అని కుదటపరుచుకుని ఎందుకో మళ్ళీ సందేహం వచ్చి చుట్టూ చూసింది

'ఏమండోయ్ ! కొంప మునిగింది అత్త గారు కనబడరేం !'

ఆ మాటకు వీరయ్యగారు ఆదుర్దాగా అటూ ఇటూ చూశారు

'అయితే మా అమ్మ రైల్లో నుంచి దిగలేదన్న మాట !'

ఏమిటేమిటని పలుగురూ మూగారు

'పాపం ముసలావిడ గూడాను. ఏమి అవస్థ పడుతుందో ఏమిటో !'

'పక్క స్టేషనులో నయినా దిగుతుందో లేదో!'

'అంతా ఎవరిమటుకు వాళ్ళు చక్కా దిగి వచ్చేశారు ఆ ముసిలిదాన్ని వదిలేసి ' అని వీరయ్య గారు చిందులెయ్యడం చూసి జానకమ్మగారికి కళ్ళ నీళ్ళ పర్యంత మయింది

'పాపిష్టిదాన్ని హడావుడి, పయిగా జనం వత్తిడి వీటితో ఆవిడ మాటే జ్ఞాపకం లేక పోయింది '

'ఇప్పుడయినా మించిపోయిందిలేదు పక్క స్టేషనుకు ఫోను చేయించండి ఆవిడ ఎలా ఉండేదీ ఏ పెట్టెలో ఎక్కిందీ చెబితే జాగ్రత్తగా దింపుతారు

వీరయ్యగారు ఆలస్యం చెయ్యకుండ స్టేషను మేష్టరు రూములోకి పరిగెత్తికెళ్ళి ఆయన్ని ప్రాధేయపడ్డాడు

'స్టేషను మేష్టరు ఇంతెత్తున ఎగిరి పడ్డాడు ఇంత సేపటినుంచీ ఏం జేస్తున్నారండీ మరి ! రైలు పక్క స్టేషనుకూడా దాటి వెళ్ళిపోతేనూ!'

వీరయ్యగారు బిక్క చచ్చిపోయి వెనక్కు వస్తుండగా — వీళ్ళవస్థంతా ఇందాకటి నుంచీ గమనిస్తున్న ఒకాయన అడ్డు తగిలాడు

'మీరేం భయపడకండి ! మీ అమ్మగారిని తీసుకు వచ్చి అప్పగించే భారం నాది ఇంతకూ మీరంతా ఎక్కడికి వెళ్ళాలి' అని అడిగాడా కొత్త వ్యక్తి

అప్పటిదాకా వాళ్ళకు తట్టనేలేదు తమకోసం ఆడ పెళ్ళివారెవరూ కూడా స్టేషనుకు రాలేదని !'

వీరయ్యగారు ఆ కొత్త వ్యక్తికి చెప్పారు

'కొత్తపాలెం వీరభద్రయ్య గారింటికి వెళ్ళా లండీ ! రాత్రికి తొమ్మిది గంటల ఇరువది నిమి షాలకు ముహూర్తం స్టేషనుకు బండ్లు పంపిస్తా మని చెప్పారు మరి ఇంతవరకూ ఎవరూ వచ్చిన జాడలేదు ! ఇవ్వన్నీ ఇట్లా ఉండగా ఈ ముసలమ్మ గొడవ ఒకటి వచ్చిపడింది '

కొత్త వ్యక్తి కోటు జేబులోంచి సిగరెట్టు తీసుకుని లైటరుతో వెలిగించుకున్నాడు

'ముసలమ్మగారి విషయం మీరు నిశ్చింతగా ఉండండి ఆమెను క్షేమంగా మీకు వప్పగించే బాధ్యత నాది ఇంతకూ వీరభద్రయ్యగారి సంబంధం మన్నమాట మీరు చేసుకోబోయేది !'

'అవును బాబూ ! మీకు బాగా తెలుసా ఆయన'

'అబ్బె ! తెలిసే దేముంది ఆయన మాకు బంధువు నేను కూడ ఆ పెళ్ళికే వెళ్తున్నాను '

'అలాగా ! చాలా సంతోషం !'

కొత్త వ్యక్తి స్టేషను మేష్టరు గదిలోకి వెళ్ళి అయిదు నిమిషాల్లో తిరిగివచ్చి వీరయ్య గారిని కలుసుకుందామని చూస్తే ఆయన అప్పటికే భార్యతో చెప్పి స్టేషను బయటకు వెళ్ళాడు

38 వ పేజీ చూడండి





ఘరానా

19 వ పేజీ తరువాయి

తమకోసం వచ్చిన బళ్ళు ఎక్కడేనా నిలిపి ఉన్నాయేమో నని వెతకటానికి.

జానకమ్మగారి చుట్టూ మూగారు బంధువులు. అందరూ ముసలమ్మ గురించే మాట్లాడుకుంటున్నారు. ఆమె తెలివితేటలను గురించీ, ఆమె ఎంత సునాయాసంగా కాశీ రామేశ్వరం యాత్రలు చేసి వచ్చిందీ— చివరకు ఆవిడ మంచితనాన్ని గురించి కొంచెం చర్చ జరిగింది.

కొత్త వ్యక్తి వాళ్ళందర్నీ తప్పించుకుని జానకమ్మగారి దగ్గరగా వెళ్ళి "ముసలమ్మగారు పక్క స్టేషనులో దిగారండీ! ఫోనుచేసి కనుక్కున్నాను. మీరేం బెంగపెట్టుకోకండి! అటు నుంచి వచ్చే ట్రయినులో జాగ్రత్తగా పంపిస్తామని పక్క స్టేషను వాళ్ళు మాట ఇచ్చారు." అన్నాడు.

అందరూ ఆయన వేపు చూశారు ఇంత పరోపకార బుద్ధి ఉన్నందుకు మెచ్చుకున్నారు. అసలు ఇటువంటి మంచివాళ్ళు ఇంకా ఉండబట్టే ప్రపంచం ఈ మాత్రంగానయినా నడుస్తోంది లేకపోతే ఏనాడో అంతమయి పోయేదే నని పెళ్ళి చేయించవలసిన పురోహితుడు తన అభిప్రాయం చెప్పేశాడు.

'ఉదయం తొమ్మిది గంటలయింది. నిన్న నెప్పుడో సాయంత్రం తిన్న తిళ్ళు. అందరి మొహాల్లోనూ నీరసం— అలసటా!.... వీళ్ళ అతీగతీ కనుక్కునేందుకు ఇంత వరకూ ఎవరూ రాలేదు.' అని జానకమ్మగారి ఆడపెళ్ళివారి మీద విసుక్కున్నారు.

పెళ్ళికొడుకు శంకరం వెంటనే కోపడ్డాడు చిరాగ్గా మొహంపెట్టి 'నేను చెబితే విన్నారూ! ఈ పల్లెటూరి సంబంధం వద్దో మొర్రో అంటే.. నా మాట ఒక్కళ్ళ కయినా చెవికెక్కిందా! ఇంకేం అనుభవించండి...మీకు కావలసింది వేలు! అంతేగా!'

నూటులో ఉన్న వ్యక్తి చిరునవ్వు నవ్వాడు.

'ఒరే తప్పురా అలా అనకు' అని ఇద్దరు ముగ్గురు పెద్దవాళ్ళు కూకలేశారు.

కుశాలరావు, నాజూకయిన అమ్మాయి వేపు చూశాడు. కొరకొర చూసి తల తిప్పుకుందా అమ్మాయి.

ఆ అభినయం కుశాలరావు మనసును ఆనంద డోలికలో వూపేసింది.

'ఎవరీ అందగత్తె!.... శంకరం పెళ్ళికి రావడంచేతగదా ఇటువంటి సౌందర్యోపాసనకు అవకాశం కలిగినది! అందమంటే అందమా! అందంలో పందెం వేస్తానంటుంటేనూ! పాపం కాఫీ అలవాటు కాబోలు...ఎంత బాధ పడుతున్నదో!' అని కుశాలరావు బాధ పడ్డాడు.

అంతలో ఉన్నట్టుండి అందరి పెట్టెలూ సామాన్లూ బుజాల మీదకు ఎత్తుకుని పరిగెత్తుతున్నారు కొంతమంది.

ఏమిటి సంగతని కళ్ళతోటే అడిగాడు అందమయిన అమ్మాయిని కుశాలరావు. ఆమె అయోమయంగా చూసి తల తిప్పుకుంది.

ఆడ పెళ్ళి వారు పంపిన బళ్ళువిదానంగా ఆరు మైళ్ళు ప్రయాణం చేసి అప్పుడే వేరు

కున్నాయి. బోలెడు క్షమాపణలు చెప్పుకుని మగ పెళ్ళి వాళ్ళుందరినీ బళ్ళల్లోకి చేర వేయిస్తు న్నాడు ఒకాయన.

అరగంటలో ప్లాట్‌ఫారం మీద పరచిన పెళ్ళి వారి సామాన్లు వాటి తాలూకు మనుషులు రెండె ద్దుల బళ్ళనిండ ఎక్కించబడ్డారు.

'తంతే బూరెల గంపలో పడినట్టుగా— నాజూ కమ్మాయి ఎక్కిన బండి ముందు వేపున కుశాల రావు ఎక్కవలసి వచ్చింది.'

'అంతా ఈశ్వరేచ్ఛ !' అనుకుని బండితో తోలేవాడి పక్కగా చోటు చేసుకుని కూర్చున్నాడు.

అటునుంచి వచ్చే రైల్లో వీరయ్యగారి తల్లి తిరుగు ప్రయాణమయి వస్తున్నందువ ఆమెకు స్వాగతమిచ్చి పెళ్ళి వారింటికి చేర్చగలందులకు మాటు వ్యక్తి ఉండిపోతానన్నాడు.

వీరయ్యగారు 'కాదు. మీరు ఈ బళ్ళతోనే వెళ్ళండి ! నేను ఇక్కడే ఉండి ఆమెను తీసుకుని వస్తా'నంటే, ఆయన వినకుండా వీరయ్యగార్ని అందరితోపాటు ప్రయాణం చేయించాడు.

మోహమోట పడుతూనే వీరయ్యగారు పెళ్ళి బళ్ళతో కలిసి బయలు దేరాడు.

'పరోపకారం వెధవ శరీరం' అన్నాడు కుశాల రావు బండి వాడితో మాట్లాడుతున్నట్టు.

'తవురు టౌను నుంచి వస్తాండరేంటి బాబూ.. హె, హె ! నీ తస్స గొయ్య ! హె ! !' బండి వాడు ఇటు ప్రశ్న ఒకటి పారేసి అటు ఎద్దులను అదిలించాడు.

కొంతదూరం పోయిం తర్వాత బండివాడికి బొలెస్పు మాట జ్ఞాపకం వచ్చినట్టు— 'వెనకాల బరువెక్కువయింది. కొంచెం వయికి సదురు (సర్దు !) కోండి' అని అరిచాడు.

వెనకగా కూచున్న నాజూకయిన అమ్మాయికి పైకి జరుగక తప్పలేదు !

క్రీగంట వెనక్కుచూసిన కుశాలరావు భగ వంతుని లీలలు మెచ్చుకోకుండ ఉండలేక పోయాడు.

'మనం వెళ్ళే దారిలో ఎక్కడయినా కాఫీ దొరుకుతుందా' అడిగాడు కుశాలరావు బండి వాణ్ణి.

'తవేరి కోసమని గంగాళాలతోటి కాసిపెట్టి వారు గదండీ కాఫీలు..ఆడ యీర బద్రయ్యగోరు. మళ్ళీ మద్దిన ఎందుకు !'

'అది నిజమేకాని అప్పటిదాకా ప్రాణం నిలవదే మరి !'

'మరి ఇచిత్రం మీది ! అయినా బస్తీవోళ్ళు పొద్దున లెగిస్తే కాఫీ నీళ్ల మీద బతకాలిసిందేగా మరి.... అందుకే అంత ఊపిరి వేకుండ ఉంటారు మనుషులు !'

చీమలు పాకినట్టుగా ఉంది లోపల కూచున్న అమ్మాయికి.... ఏడుపు వచ్చినంత పనయింది. శంకరం పనిచేసే ఆఫీసులోనే పనిచేస్తున్నది శ్యామల. అతను ఎంతో బ్రతిమాలితేను, పల్లె టూరు చూడాలనే సరదాతోనూ బయలుదేరింది. రాత్రి తెల్లవార్లూ నిద్రలేదు. తెల్లవారినదగ్గర నుంచీ కాఫీలేదు. తల బద్దలయి పోతోంది. పయిగా వళ్ళంతా కుదిపివేస్తూ గతుకుల రోడ్డు మీద బండి ప్రయాణం !.... వీటి అన్నిటికంటే బాధాకరమయిన సంగతి— కళ్ళజోడబ్బాయి బండివాడి సంభాషణ !

ఆ బండి దిగిపోయి ఇంకో బండి ఎక్కుదా మనుకుంది. కాని అందరూ కారణం అడుగు తారు. తెలిసిన వాళ్ళయితే ఏదో సర్ది చెప్పచ్చు ! అన్నీ కొత్త మొహాలే ! ఒక్క శంకరం తప్ప....

రెండుమైళ్ళు పోయిం తర్వాత— ముందు బండిని దాటెయ్యాలని వెనక బండివాళ్ళు, వీళ్ళను ముందుకు రాకుండా చెయ్యాలని ముందు బండీ వాళ్ళు పోటీలు పడి ఎద్దుల తోకలు మెలిపెట్టి హుషారు చేశారు.

అసలే గతుకుల రోడ్డు. అలవాటులేని ఎడ్ల బండి ప్రయాణం. అందులో గేలప్పు !

బళ్ళల్లో కూర్చున్న వాళ్ళ ప్రాణాలు స్వర్గా నికి చాల దగ్గరలో ఉన్నంత హాయిగా ఉన్నాయి.. జన్మ జన్మాలకు తెలిసి ఉండి ఎప్పుడూ ఇటువంటి చోట్లకు రాకూడ దనుకుంది శ్యామల.

కుశాలరావు పళ్ళన్నీ బిగపట్టి కూడదున్నాడు పడిపోకుండా ఉండాలని గట్టి ప్రయత్నం చేస్తూ. ఇక లోపల కూర్చున్న వాళ్ళ పరిస్థితి చెప్పడం ఎందుకు ! బళ్ళల్లో వాళ్ళు ఎంత మొత్తుకున్నా బళ్ళవాళ్ళకు ఆ ఉషారులో ఏమీ చెవికెక్కలేదు.

వాళ్ళదృష్టి ఎంత సేపటికి ముందు పోతున్న నరిసిగాడి బండిని దాటి ముందుకు పోవాలనే గానీ లోపల కూచున్న పెళ్ళివారి ప్రాణాలు కడగట్టి పోతున్నాయన్న తలంపు లేదు.

ఆ పరుగు పందెంలో ఒకచోట రోడ్డు గతు కుల్లో పడి లేచింది బండి ! ఆ కుదుపుకు బల్లిలా కరిచి పట్టుకున్న కుశాలరావు విసిరేసినట్టు వెనక్కు వెళ్ళి పడ్డాడు బండిలో ! కళ్ళజోడు ఎగిరి ఎక్కడో పడింది.

కుశాలరావు పరువు పోయింది. పౌరుషం వచ్చింది. అతి కష్టంమీద లేచి కూచున్నాడు. అతన్ని అనుకుని నాజూకయిన అమ్మాయి నానా అవస్థ పడుతోంది నవల్లేక మింగలేక !

'ఏయ్ నీకు బుద్ధి ఉందా లేదా !' అన్నాడు కుశాలరావు—

'ఉండు పంతులూ ! నువ్వేంటి మద్దిన ! ముందు బళ్ళకంటే ఎనకపడితే మనకే నామోషికాదంట ! బండివాడి సమాధానం !

కళ్ళజోడు కోసం చూసుకుంటే లేదు ! బండి లోకి చూచాడు కుశాలరావు. శ్యామల చేతుల్లో ఉంది తన కళ్ళజోడు. అతను తనవేపు చూడటం గమనించి కళ్ళజోడు అందించింది శ్యామల.

'మెనీ థ్యాంక్స్ !' అన్నాడు కళ్ళజోడు అందు కుంటూ.

'ఆ పిల్ల గనుకపట్టుకోక పోతే ఈ పాటికి ముక్కలయిపోయి ఉండేది' అన్నాడు ఆ బండిలోనే ప్రయాణంచేస్తున్న పురోహితుడు, పొడుంకాయలో నుంచి నశ్యం తీసి ఒక పట్టు పట్టటానికి వ్యర్థ ప్రయత్నం చేస్తూ.

కొత్త పాలెం చేరుకునేటప్పటికి చచ్చీ చెడి శాయంగల విన్నపాలయినయి.

విడిదిలోకి వెళ్ళగానే శ్యామల వాంతి చేస చేసుకున్నది దొడ్లోకివెళ్ళి. అది కనిపెట్టిన కుశా రావు చాలా బాధపడ్డాడు. వెంటనే పెళ్ళివారింటి పరిగెత్తాడు. చెంబులో కాఫీ పట్టించుకు విడిదికి వచ్చి అక్కడ శంకరం చెల్లెలు కనబడి ఆ పిల్ల చేతికిచ్చి ఆ అమ్మాయికిచ్చి రమ్మన్నాడు

విడిదిలో ఎవరికీ రాని కాఫీ ముందుగా తన కెట్లా వచ్చిందని ఆశ్చర్యపోయి కాఫీగ్లాసు అందుకు రెండుగుక్కల్లో ఖాళీ చేసింది శ్యామల.

'మీ అన్నయ్య ఇచ్చిరమ్మన్నారా కాఫీ !'

'ఉహూ ! అన్నయ్య కాదు. అన్నయ్య పక్క కూచున్నాడు చూడు కళ్ళజోడు పెట్టుకున్నా ఆయన !' ఆరేళ్ళయినా నిండని ఆ పిల్ల మా లకు విస్తు పోయింది శ్యామల.

బాధ కొంచెం ఉపశమించింది. వేడి నీళ స్నానం చేశాక బడలిక సగం తగ్గింది. ఇలా పె ళ్ళకు వెళ్ళడం ఇదే మొదటిసారి. పుట్టటం, పెర టం, చదువు, ఉద్యోగం అన్నీ బస్తీలోనే అవడ చేత పల్లె వాతావరణం చవిచూడాలనే అభిలాష మిత్రుని వివాహానికి రావడానికి అంగీకారం తె పింది. ఇదొక అనుభవం జీవితంలో అనుకున్న శ్యామల. కుశాలరావు మెదిలాడు మనసులో.



బహుశ శంకరంగారికి స్నేహితుడో, దగ్గర బంధువో అయి ఉంటాడు. పాపం అతనెంత ప్రయత్నించాడు తనతో మాట్లాడదామని. అతనెంత నొచ్చుకున్నాడో తన ప్రవర్తనకు! అతను తను వూహించుకొన్నంత రోషియో కాదేమో పాపం, అనవసరంగా అతని మనసును గాయపరచింది. ఎవరి గొడవల్లో వాళ్ళుంటే— తను వాంతి చేసుకుని నానా బాధపడుతుంటే— అది గమనించి అతనే కాఫీ తెప్పించాడు!

'భోజనాలకు లేవండి. ఆ!.... పదండి సార్ !.. పదండమ్మా! లేవండి. ఇప్పటికే పొద్దు పోయింది, అన్న పెళ్ళివారి పిలుపు శ్యామల ఆలోచనలకు అంతరాయం కలిగించింది.

అందరూ బయలుదేరి భోజనాలకు వెళ్ళి పోయారు. బడలికవల్ల ఆకలిగా లేక భోజనానికి వెళ్ళ దలుచుకోక విడిదిలోనే పడుకుంది.

పెళ్ళి కొడుక్కు భోజనం విడిదికే వచ్చింది. కుశాలరావు తనకు ఆకలిగా లేదన్నాడు.

'ఏడిశావులే పద ఇద్దరం కానిద్దాం!' అని లోపలికి లాక్కెళ్ళాడు శంకరం. లోపల పడుకున్న శ్యామల వీళ్ళను చూచి లేచి కూచుంది.

'ఇదేమిటి ! మీరు భోజనం చెయ్యలా!' అన్నాడు అప్పటిదాకా ఆమె భోజనానికి వెళ్ళకుండ అక్కడే ఉన్నదని తెలీని పెళ్ళికొడుకు.

'ఒంట్లో బాగుండక వెళ్ళలేదు లెండి' అన్నది శ్యామల బడలికగా నవ్వుతూ.

'నో! నో! నా పెళ్ళికి వచ్చి ఉపోషం ఉండటమా' వీల్లేదు— వీడు మీలాగే అంటుంటే లాక్కొస్తున్నాను.... ఇద్దరూ ఒక్కలాగే ఉన్నారు మొత్తానికి' అన్నాడు శంకరం.

కుశాలరావు, శ్యామల అప్రయత్నంగా ఒకరి మొహాలొకరు చూసుకున్నారు.

'మీరు కూడ మాతోపాటే భోజనం కానిద్దురుగానీ లేవండి— పెళ్ళికొడుకు ఏమయినా బకాసురుడనుకున్నారో ఏమో— వాళ్ళు ముగ్గురికి సరిపడా పంపారు.... వూ! లేవండి!' అని తొందర పెట్టాడు శంకరం.

ఇరకాటంలో పడింది శ్యామల.

'ఇదొక పిక్నిక్ అనుకోండి! కొత్తపాలెం పిక్నిక్!' అన్నాడు శంకరం బలవంతం చేస్తూ.

శ్యామలకు తప్పలేదు లేచి విస్తళ్ళువేసి ముగ్గురికీ వడ్డించింది.

తల వంచుకుని తింటున్నాడు కుశాలరావు. సేల చూపులు చూస్తూ విస్తట్లో మెతుకులు కెలికేస్తున్నది శ్యామల.

'అరె! అదేమిటి. ఇందాకటి నుంచీ నసబోసిన పిట్టలాగ మాట్లాడుతున్నవాడివి బెల్లం కొట్టిన రాయిలా అయిపోయా వేమిటిరా!.... ఓహో! అదా సంగతి.... ఇందులో కొత్త వాళ్ళెవరు! అయినా పరిచయం చెయ్యక పోవడం నాదే తప్పు.. పరిచయం మధ్యలో 'నమస్తే'లు మాత్రం పెట్టుకోకండి ఎంగిలి చేతులు....'

కుశాలరావు శ్యామల నవ్వక తప్పలేదు.

'.... వీడు మిస్టర్ కుశాలరావ్. ఎం. ఏ. నాకు బెస్టు ఫ్రెండ్, క్రయిమ్ బ్రాంచిలో పని చేస్తున్నాడు హైదరాబాదులో, ఇక.... ఈమె కుమారి శ్యామల పి. యు. సి. మా ఆఫీసులో పని

ఘరానా

చేస్తూ ఈవెనింగు కాలేజీలో స్టడీస్ కంటిన్యూ చేస్తున్నారు! అయ్యా అదీ విషయం."

'పోనీలే! కొద్దిలోనే ముగించావు' అన్నాడు కుశాలరావు. శ్యామల ఏదో అడగబోయి మానేసింది భోజన మయినంతసేపూ శంకరమే మాట్లాడాడు.

భోజనం ముగించి లేచే టప్పటికి నూటు వ్యక్తి శంకరం బామ్మను బండి ఎక్కించుకుని భద్రంగా తీసుకువచ్చి విడిదిలో దించాడు.

ఇంతలోకే కొడుకూ కోడలూ రావటంతో వాళ్ళ మీద విరుచుకు పడింది. "ముసలి పీనుగ పోతే పోయిందిలే చాలని వదిలి పెట్టి వూరుకున్నారు. ఆయన కడుపు చల్లగా నన్ను మెల్లిగా మళ్ళీ బస్సులో పడేశాడు తీసుకువచ్చి" ముక్కు తుడుచుకున్నది బామ్మగారు.

ఒకానొక నిర్మాత ఓ కవిగారిని పిలిచి రెండు నిముషాల్లో స్క్రీన్ ప్లే చెప్పెయ్యాలి అన్నాడు.

కథకుడు చెప్పిందంతావిని "మహా చచ్చుగావుంది......" అనబోతున్నంతలో "అయ్యా ఆగండి! ఇప్పుడు నే చెప్పింది షేక్స్పియర్ కథ; మీరు కాస్త చిత్తగిస్తే నా సొంత కథకు స్క్రీన్ ప్లే చెప్తా" అన్నాడు బయటికి పోయే నిర్మాతతో కథకుడు.

సరోజ, (తెనాలి)

సూటు వ్యక్తి వెళ్ళిపోయాడు.

రాత్రి తొమ్మిది బావుకు, ఖచ్చితంగా సూత్రధారణ జరిపించి తలంబ్రాలు పోయించాడు పురోహితుడు. అంటే అసలు ముహూర్తానికి అయిదు నిముషాలు ముందుగానే.

పెళ్ళితంతు జరుగుతున్నంత సేపూ కుశాలరావు కళ్ళు పట్టుచీర కట్టుకుని పెళ్ళి పందిట్లో ముత్తయిదువుల్లో కలిసి కూచున్న శ్యామల మీదే ఉన్నాయి!

పొడుగ్గా ఉన్న శంకరం నిటారుగా కూచుని పొట్టిగా ఉన్న పెళ్ళికూతురి నెత్తిన తలంబ్రాలు దోసిళ్ళతో గుమ్మరించి ఉక్కిరి బిక్కిరి చేసి ఆనందిస్తున్నాడు.

'శంకరం కూచున్న స్థానంలో తనూ — ఎదురుగా శ్యామల ఇలాగే ఆడుకుంటే ఎవరిది పైచేయవుతుందో!' అని ఊహా లోకంలో విహరిస్తున్న కుశాలరావుకు పెళ్ళి పందిట్లో ఏదో అలజడి జరుగుతున్నదని తెలుసుకోవటానికి కొంత వ్యవధి పట్టింది.

పెళ్ళి కూతురికని చేయించిన చంద్రహారం, వడ్డాణం, కట్టె వంకీలు ఘనంగా నలుగురికీ చూపించి కోడలు పిల్లకు అందించింది జానకమ్మగారు గర్వంగా పట్టుచీర జరీ పమిట సర్దుకుంటూ.

సూటు వ్యక్తి వచ్చి నలుగురి మధ్యా నించున్నాడు.

'వీరయ్యగారూ క్షమించండి మీరు చట్టరీత్యా నేరస్థులు! పధ్నాలుగు కేరట్ల కంటె ఎక్కువ వన్నె బంగారం ఉపయోగించకూడదని తెలిసి గూడా చట్టాన్ని వ్యతిరేకించి — మేలిమి బంగారంతో నగలు చేయించడం నేరం!.....'

అందరూ శిలా ప్రతిమలయి పోయారు.

'.... నే నెవరిని అడగటానికి అని మీరనుకోవచ్చు. నేను సి. ఐ. డి. శాఖకు చెందిన వాడిని. ఇంతకంటె వివరాలు అనవసరం అనుకుంటాను.'

వీరభద్రయ్యగారికి నోట మాట రాలేదు! నలుగురిలో నవ్వుల పాలయినట్లయింది. ఇప్పుడింత బంగారం ఇలని పరం చెయ్యకపోతే జైలులో పెట్టిస్తాడో ఏమిటో! అప్పుడు తన గతేంగాను!

'ఏమంటారు!' అన్నట్లు వీరయ్యగారి వేపు చూశాడు సూటు వ్యక్తి. ఆయన అప్పటికే నిర్వికల్ప సమాధిలో ఉన్నాడు.

కుశాలరావు బుర్ర చురుకుగా పనిచేసింది. సూటు వ్యక్తి ముఖంవేపు పరిశీలనగా చూశాడు. తను పనిచేస్తున్న డిపార్టుమెంటుకు వచ్చిన నేరస్థుల ఫోటో ఆల్బం— స్మృతి పథంలో మెదిలింది.

'మిస్టర్ డానియల్ ఉరఫ్ విజయకుమార్! వీళ్ళిక్కడ చట్టరీత్యా నేరం చేసినా అది ఒక శుభకార్యం కోసమూ— హిందూ ధర్మశాస్త్ర ప్రకారం నవ వధూవరుల కల్యాణం కోసమూ సమర్పించుకుంటున్న కానుకలీ నగలు— కాని, నువ్వు గుండెలు దీసిన బంటువి! పచ్చి రక్తంతో దాహం తీర్చుకునే గజదొంగవి! అధికారులకు దొరక్కుండా తప్పించుకు తిరుగుతున్న పచ్చి రౌడివి.... ఇంత మంది మధ్యలో నిలబడి పారిపోదామని వృథా ప్రయత్నం చేయకు. ఇక్కడి గ్రామస్థుల చేతుల్లో దొరికావంటే సున్నంలోకి ఎముక మిగల్చరు.' అన్నాడు కుశాలరావు.

ఇప్పుడు శిలా ప్రతిమగా మారటం సూటు వ్యక్తి వంతు.

'అయ్యో వీడమ్మ కడుపు మాడ. ఇందుకేనా మోసు నా వెంటబడి అన్ని వివరాలూ అడిగి తెలుసుకున్నాడు!' అని బామ్మగారు వాపోయారు. అందరిలోనూ చైతన్యం కలిగింది.

వీరభద్రయ్యగారు సూటు వ్యక్తి చేతులకు తాడు బిగించి మునసబు గారింటికి పంపించారు మిగతావని ఆయన్ని చూసుకోమని.

శంకరం పసుపు బట్టలతోనే లేచివచ్చి కుశాలరావును కౌగలించుకున్నాడు!

* * *

తిరుగు ప్రయాణంలో కావాలని బుద్ధిపూర్వకంగానే కుశాలరావు ఎక్కిన బండిలో ఎక్కింది శ్యామల. అతనికి దగ్గరగానే కూర్చుంది. ప్రశ్నలతో ఊదర గొట్టి చంపేసింది దారి పొడుగునా! ★